మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 113   గురువారం   09 - 10 - 2025   పేజీలు: 8   వెల: 4

## అద్దె బస్సు కార్మికులకు రక్షణ కల్పించాలి



3లో..

## దేశాన్ని బలోపేతం చేయండి



- నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రతి ఒక్కరూ 'స్వదేశీ' మంత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపు

మన గళం, న్యూఢిల్లీ : దేశ ప్రజలు 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం అవ్వడమే కాకుండా, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలి. ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలి. 2 లో..

# విలువలతో కూడిన విద్య అవసరం



- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మనగళం, డోన్ : విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయ విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నూతన కేంద్రీయ విద్యాలయ తరగతులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యపట్ల ప్రత్యేక దృష్టి సాచించారని, కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు అధిక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్రీయ విద్యాలయంలో సీటు వచ్చిందంటే పిల్లలు అదృష్ట వంతులని, చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు పేరుతేవాలని సూచించారు. డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభం కావడానికి ప్రిన్సిపాల్ ఎం. మాలిక్ ఎంతో శ్రమించారని అభినందనలు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం ఎవరో తెచ్చింది కాదని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా ఉన్న చోట, ప్రతి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఈ మేరకు నంద్యాలలో ఏర్పాటు చేయాల్సిన ఈ విద్యాలయం డోన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రం నంద్యాల లోనూ మరో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర ప్రభుత్వాన్ని కోరుగా అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. దేశ వ్యాప్తంగా ఒకే సిలబస్ తో ఇక్కడ విద్య అందుతుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ అయ్యేప్పుడు విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఒకే సిలబస్‌తో కేంద్రీయ విద్యాల యంలో విద్యాబోధన ఉంటుం దన్నా రు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇక్కడ ఉంటుందన్నారు. హిందీ చదవడం, రాయడం నేర్చుకున్న విద్యార్థులు దేశంలో ఎక్కడైనా రానించగలరని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాను పార్లమెంటరీ విద్యా సలహా కమిటీ సభ్యురాలుగా ఉన్నానని, ఈ అవకాశం ఉపయోగించుకొని రాష్ట్రాని కి, నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు ఎక్కువ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు.



విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచించారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీఓ కేపీ నరసింహులు, డోన్ అర్బన్ సీఐ ఇర్ఫాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### 24 గంటల్లో మరోముగ్గురు

## చిన్నారుల మృతి..!





మన గళం డెస్క్ : మధ్యప్రదేశ్‌లో దగ్గు సిరప్ మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. 24 గంటల్లో మరో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు మధ్యప్రదేశ్‌లో కాఫ్ సిరప్ మరణాలు 20కి చేరాయి. చింద్వారాలో 17 మంది, పంధుర్నాలో ఒకరు, బేతుల్‌లో ఇద్దరు చనిపోయారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఐదుగురు పిల్లలు ఇప్పటికీ ప్రాణాప్రాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కేసులో దగ్గుమందు సిరప్ కంపెనీ యజమానిని అరెస్టు

### ప్రధాని పర్యటన

## భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



మనగళం, కర్నూలు క్రైం : కర్నూలులో ఈ నెల 16 వ తేదీన ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై అడిషనల్ డీజీ మధుసుధన్ రెడ్డి పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం ఓర్వకల్లు ఎయిర్ పోర్టు దగ్గర ఉన్న ఏరో వన్ ఫంక్షన్ హాల్‌లో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ డీజీ మధుసుధన్ రెడ్డి మొదటగా గూగుల్ రూట్ మ్యాప్ ను పరిశీలించారు. రూట్ మ్యాప్ ను పరిశీలిస్తూ ఓర్వకల్లు మండలం, నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ , తదితర ప్రదేశాలు, పర్యటన వివరాలను కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, హెలిప్యాడ్, బహిరంగ సభ, వాహనాల డైవర్సన్స్ ల తదితర విషయాల గురించి అడిషనల్ డీజీ, ఐజీ, డీఐజీలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వివరించారు. ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా 2 లో..

### ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లు

## పకడ్బందీగా చేయాలి



- పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లాలో ఈ నెల 16 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్న సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను మంత్రి టీజీ భరత్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రధాన మంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితో విజయవంతం చేయాలన్నారు. హెలిప్యాడ్ , సభా ప్రాంగణం, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీఎం ప్రొగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్తదితరులు పాల్గొన్నారు.

### ఈసారి మాకే

## అనుకూలం

- భారత్‌తో యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్న ఖవాజా ఆసిఫ్
- ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను కోరుకోవడం లేదని వ్యాఖ్య
- కానీ ముప్పు పొంచి ఉన్న మాట వాస్తవమని వెల్లడి



మన గళం, న్యూఢిల్లీ : భారత్‌తో యుద్ధం జరిగే అవకాశాలను కొట్టిపారేయలేమని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమకు అనుకూల ఫలితాలు ఉంటాయని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. అయితే, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తాను కోరుకోవడం లేదని ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ముప్పు పొంచివున్న మాట వాస్తవమని ఆయన అన్నారు. ఒకవేళ యుద్ధం జరిగితే 2 లో..

### ఏపీలో రోడ్ల మరమ్మతుల

## కోసం రూ.1,000 కోట్లు



- పాలనాపరమైన అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుల కోసం ఏకంగా రూ. 1,000 కోట్ల భారీ నిధులను 2 లో..




### బాణసంచా పరిశ్రమలో

## పేలుడు

మన గళం, అమరావతి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాయవరం లోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు చోటు చేసుకుంది. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. 2 లో..

### మరోసారి భారీ

## వర్షాలు



మన గళం, అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ వాతావరణ శాఖ హెచ్చరించింది. 2 లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# దేశాన్ని బలోపేతం చేయండి

ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుంది. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయి" అని ప్రధాని మోదీ వివరించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశానికి, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఇటీవల ముగిసిన నవరాత్రుల్లో అమ్మకాలు భారీగా జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గత యూపీఏ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత పాకిస్థాన్‌పై ఎందుకు దాడి చేయలేదని, ఎవరి ఒత్తిడితో ఆనాటి ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుందో దేశం తెలుసుకోవాలనుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ బలహీన విధానాల వల్లే ఉగ్రవాదులు రెచ్చిపోయారని, దేశ భద్రత బలహీనపడిందని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మాత్రం దేశ భద్రతే అత్యంత ప్రాధాన్యమని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని గుర్తుచేశారు. అంతేకాకుండా, మహారాష్ట్రలోని గత మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేయడం వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లిందని మోదీ విమర్శించారు. నవీ ముంబై విమానాశ్రయం, ఇతర కనెక్టివిటీ ప్రాజెక్టులతో ముంబై నగరం ప్రపంచస్థాయి వృద్ధి కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌పోర్ట్ 'వికసిత భారత్' సంకల్పానికి ప్రతీక. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను యూరప్, గల్ఫ్ దేశాలకు సులభంగా ఎగుమతి చేయవచ్చు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు లబ్ధి చేకూరుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ముంబై మెట్రో లైన్-3 చివరి దశను కూడా ప్రారంభించారు. దీంతోపాటు 'ముంబై వన్ యాప్', యువతకు ఉపాధి ఆధారిత శిక్షణ అందించే 'ముఖ్యమంత్రి షార్ట్-టర్మ్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రామ్'ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజల కోసం విశేష కృషి చేసిన లోక్‌నేత డీబీ పాటిల్ సేవలను ఆయన స్మరించుకున్నారు.

# 24 గంటల్లో మరో ముగ్గురు చిన్నారుల మృతి..!




చేయనున్నారు. ఆయనను పట్టుకునేందుకు రెండు బృందాలు చెన్నై, కాంచిపురం చేరుకున్నాయి. దురదృష్టకర ఘటనలో 20 మంది పిల్లల ప్రాణాలు కోల్పోయారని మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి రాజేంద్ర శుక్లా పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న ఉన్న పిల్లలకు దగ్గు సిరప్ ఇవ్వకుండా భారత ప్రభుత్వం, ఐసీఎంఆర్‌సీ అడ్వైజరీని పాటించాలని శుక్లా కోరారు. శుక్లా నిన్న నాగ్‌పూర్‌ను సందర్శించారు. ఐదుగురు పిల్లలు ఆసుపత్రిలో ఉన్నారని.. వారి కుటుంబాలను కలుసుకున్నట్లు చెప్పారు. పిల్లలను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ ప్రవీణ్ సోనితో సహా కొంతమంది ప్రైవేట్ వైద్యులు పిల్లలకు కోల్డ్రిఫ్ సిరప్ సిఫారసు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సిరప్ ఇచ్చిన కొద్ది గంటల్లోనే పిల్లల్లో కిడ్నీలు దెబ్బతినడం ప్రారంభించాయి. వారి పరిస్థితి క్షీణించి చనిపోయారు.

సిరప్‌లో విషపూరిత రసాయనాలు ఉన్నాయని, అవి శరీరంలోకి ప్రవేశించిన తర్వాత కిడ్నీలను దెబ్బతీస్తున్నాయని వైద్య పరీక్షల్లో తేలింది. అందుకే చాలా మంది పిల్లలు కిడ్నీ వైఫల్యంతో మరణించారని.. మరణాల సంఖ్య పెరగడంతో చింద్వారా జిల్లా యంత్రాంగం చర్యలను ముమ్మరం చేసింది. అదనపు కలెక్టర్ ధీరేంద్ర సింగ్ ఇప్పటివరకు 16 మంది చనిపోయారన్నారు. తీవ్రమైన ఆరోగ్య అత్యవసర పరిస్థితి అని, దీన్ని నివారించేందుకు అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఐదు మెడికల్ స్టోర్లను మూసివేసి, అనుమానిత సిరప్ నమూనాలను ల్యాబ్ పరీక్ష కోసం అధికారులు పంపారు. పిల్లలకు ఎలాంటి దగ్గు సిరప్ ఇవ్వకుండా చూడాలంటూ అవగాహన కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా.. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించింది. ఇంతలో దర్యాప్తు పూర్తి పారదర్శకతతో జరుగుతోందని, దోషులను వదిలిపెట్టబోమని బీజేపీ పేర్కొంది.

# ఈసారి మాకే అనుకూలం

గతంలో కంటే మెరుగైన ఫలితాలు పాకిస్థాన్ సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో ప్రజలంతా ఒకరితో ఒకరు వాదించుకున్నా, విభేదాలు ఉన్నా భారత్‌తో యుద్ధం వస్తే మాత్రం ఐక్యంగా ఉంటామని ఆయన అన్నారు. చరిత్రను పరిశీలిస్తే భారత్ ఎప్పుడూ ఒకే దేశంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌ను భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల హెచ్చరించారు. భారత్ పూర్తిగా సన్నద్ధంగా ఉందని, ఆపరేషన్ సిందూర్ సమయంలో మాదిరి సహనం ఈసారి ప్రదర్శించబోమని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రపంచ పటంలో నిలబడాలంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాలని, లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచి పెట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పైవిధంగా ప్రతిస్పందించారు.



# ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అడిషనల్ డీజీ ఆదేశించారు. కానిస్టేబుల్ స్థాయి నుండి ఆ పై స్థాయి అధికారులను మాత్రమే ప్రధాని పర్యటన బందోబస్తు విధులకు కేటాయించాలన్నారు. విధులు కేటాయించిన పోలీసు అధికారులు మానిటరింగ్ చేస్తూ ఉండాలన్నారు. అనంతరం ఓర్వకల్లు నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో పర్యటించారు. భద్రత ఏర్పాట్లను డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలన చేశారు. సమావేశంలో ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయప్రవీణ్, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, కృష్ణకాంత్, మణికంఠ చందవోలు, దేవరాజ్, ధీరజ్ కునుబిల్లి, దీపికాపాటిల్, ట్రైనీ ఐపియస్లు, అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు, ఇంటెలిజెన్స్ అధికారులు, సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఏపీలో రోడ్ల మరమ్మతుల కోసం రూ.1,000 కోట్లు

మంజూరు చేసింది. ఈ మేరకు నిధులకు పాలనాపరమైన అనుమతులు ఇస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో రాష్ట్రంలోని మొత్తం 274 రహదారులను బాగుచేయనున్నారు. మంజూరైన నిధులను రాష్ట్ర, జిల్లా రహదారుల పనులకు వేర్వేరుగా కేటాయించారు. ఇందులో భాగంగా, రాష్ట్ర రహదారుల (స్టేట్ హైవేస్) పరిధిలోని 108 పనుల కోసం రూ.400 కోట్లు కేటాయించారు. అదేవిధంగా, వివిధ జిల్లాల్లోని ముఖ్యమైన 166 రహదారుల మరమ్మతుల కోసం రూ.600 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

# బాణసంచా పరిశ్రమలో పేలుడు

ఈ అగ్నికీలల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వివిధ ఆస్పత్రులకు తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో 40 మంది కార్మికులు పని చేస్తున్నట్లు తెలిసింది. పేలుడు ధాటికి బాణాసంచా తయారీ కేంద్రం గోడ కుప్పకూలింది.

**– సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

బాణసంచా పేలుడు ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయక చర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# మరోసారి భారీ వర్షాలు..





దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి మన్నార్ గల్ఫ్ వరకు.. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు ప్రాంతాల మీదుగా సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్లు ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడారు. ద్రోణి ప్రభావంతో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రెండు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే ఇవాళ పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. తిరుపతి జిల్లా దక్కిలిలో 77.2మిమీ, అల్లూరి జిల్లా అరకులో 61మిమీ, నెల్లూరు జిల్లా దగదర్తిలో 57.7మిమీ, బాపట్ల జిల్లా రామకూరులో 56.5మిమీ, అనకాపల్లి జిల్లా పాములవాకలో 48.5మిమీ, కడప జిల్లా పులివెందులలో 45.5మిమీ వర్షపాతం నమోదైందని ఆయన పేర్కొన్నారు. రేపు(గురువారం) కూడా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దూర ప్రయాణాలు రద్దు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

# సిగ్గు లేకుండా పీపీపీపై అబద్ధాలు చెబుతున్నారు

మన గళం, అమరావతి : మాజీ సీఎం జగన్‌కు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా.. సిగ్గు లేకుండా పీపీపీపై అబద్ధాలు చెబుతున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగనే 16 మెడికల్ హబ్‌లకు పీపీపీ టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఇప్పుడు తానే వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. జె టాక్స్‌కు భయపడి టెండర్లకు ఎవరూ రాలేదని విమర్శించారు. ఇప్పుడు పీ-4 పథకం విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు సీఎం చంద్రబాబు మీద నమ్మకం ఉంచారని అన్నారు. ఆరోగ్య శ్రీ ప్రారంభించినప్పుడు జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డి కూడా పీపీపీ చేశారని పట్టాభిరామ్ తెలిపారు. ఆయన చేసింది కూడా తప్పు అని చెబుతావా.. జగన్ అంటూ ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యానికి ఒక్క పైసా ఖర్చు చేయని జగన్.. రిషికొండ ప్యాలెస్‌కి మాత్రం రూ. 500 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. జగన్ చేసిన పాపాల వల్లనే ఈ పరిస్థితికి చేరుకున్నారని ఆరోపించారు. అది తెలుసుకుంటే మంచిదని పట్టాభిరామ్ హితవు పలికారు. గత ప్రభుత్వంలో నర్సీపట్నం మెడికల్ కాలేజీకి రూ.500 కోట్ల అంచనా వేశారని పట్టాభిరామ్ గుర్తు చేశారు. కానీ ఖర్చు రూ.11.7 కోట్లు మాత్రమే అని విమర్శించారు. అలాగే ఉత్తరాంధ్ర నాలుగు మెడికల్ కాలేజీల అంచనా వ్యయం రూ.2100 కోట్లు.. అయితే ఖర్చు చేసింది కేవలం రూ.212 కోట్లు మాత్రమే అని ఆరోపించారు. జగన్ రేపు(గురువారం) నర్సీపట్నం వెళ్తారట.. మెడికల్ కాలేజీలను చూస్తారట.. అని చెప్పుకొచ్చారు. అక్కడున్నది ముళ్ల కంచలే కదా..



అక్కడకెళ్లి గంతులేస్తావా జగన్..అని పట్టాభి ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకుండా కుర్చీ కావాలని చిన్న పిల్లాడు లాలీపాప్ కోసం మారాం చేస్తున్నట్లు తన ప్యాలెస్‌లో కూర్చుని జగన్ డ్రామా ఆడుతున్నారని ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు.

## జగన్ కోట్ల రూపాయలు దోచుకున్నారు

మన గళం, పశ్చిమ గోదావరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకెళ్తుందని జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను బ్యాంకులో జగన్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. లబ్ధిదారుల నెత్తిన జగన్ అప్పుల భారం మోపారని విమర్శించారు. టిడ్కో గృహాలలో మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మున్సిపాలిటీల నిధులను సైతం దారి మళ్లించారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. పట్టణాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. కల్తీ లిక్కర్, ఇసుక, గనులు, విలువైన భూముల ద్వారా కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు.

## నేడు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం

మనగళం, కర్నూలు సిటీ : స్థానికి కళా వెంకట్రావు భవనంలో గురువారం ఉదయం 10 గంటలకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి, నంద్యాల డీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు, జే లక్ష్మీ నరసింహ యాదవ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి గణేష్ కుమార్ యాదవ్, ఏపీసిసి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి మస్తాన్ వలి హాజరవుతారన్నారు. సమావేశం అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో విడిగా సమావేశాలు నిర్వహించి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు, జిల్లా, మండల కమిటీల ఏర్పాటు జిల్లా కాంగ్రెస్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేపట్టవలసిన ప్రణాళిక గురించి చర్చిస్తామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఏఐసీసీ, పీసీసీ సభ్యులు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, అనుబంధ సంఘాలైన జిల్లా యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐఎన్ టీయూసీ, ఎన్ఎస్ యు ఐ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ సెల్, కిసాన్ కాంగ్రెస్, సేవాదళ్, కేకేసి సెల్, డాక్టర్ సెల్, కల్చరల్ సెల్ ల అధ్యక్షులు, చైర్మన్లు, డీసీసీ సభ్యులు, సిటీ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## నగరపాలక సిబ్బందికి స్టేషనరీ పంపిణీ



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు వివిధ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అవసరమైన స్టేషనరీని బుధవారం మేనేజర్ యన్. చిన్నరాముడు పంపిణీ చేశారు. కార్యాలయ కార్యకలాపాలు సమర్థవంతంగా సాగేందుకు స్టేషనరీ సరఫరా కీలకమని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా సేవల నాణ్యతను పెంపొందించవచ్చన్నారు. సిబ్బంది పనితీరును మరింత బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలను దశలవారీగా అందిస్తున్నామని తెలిపారు. కార్యాలయ పనుల్లో వేగం, ఖచ్చితత్వం పెంచడం లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని చెప్పారు. స్టేషనరీ దుర్వినియోగం చేయరాదని మేనేజర్ సూచించారు.

## జీఎస్టీ తగ్గింపుపై అవగాహన పెంచుకోవాలి






మనగళం, కర్నూలు సిటీ : ప్రజల సౌకర్యార్థం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గించిందని, ఈ విషయంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పాణ్యం ఎమ్మెల్యే, అసెంబ్లీ కమిటీ చైర్ పర్సన్ గౌరు చరితారెడ్డి సూచించారు. కర్నూలు పట్టణం బీ క్యాంపు జూనియర్ కళాశాల, ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కళాశాల లో మొక్కలు నాటారు. అదేవిధంగా కళాశాలల్లో వసతుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన%శీ% సౌకర్యాల గురించి ఆరా తీశారు. భోజనం సరిగ్గా లేకలోవడంపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే చరితా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీ మహబూబ్ బాషా, ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపల్ నాగస్వామి నాయక్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సరళ,ఉపాధ్యాయులు శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి




మనగళం, కర్నూలు సిటీ : జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన యోధుడు కొమరం భీమ్ అని యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. కర్నూలు నగరంలోని మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కొమరంభీమ్ 85 వ వర్ధంతి సందర్భంగా పట్నం రాజేశ్వరి... కొమరంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో జన్మించిన కొమరంభీమ్ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అలుపెరుగని గిరిజన ఉద్యమకారుడు అని ఆమె కొనియాడారు. కొమరంభీమ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే దిశగా యస్సీ, యస్టీ, బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక పనిచేస్తుందని ఆమె తెలిపారు.

## అద్దె బస్సు కార్మికులకు రక్షణ కల్పించాలి



మనగళం, కర్నూలు సిటీ : ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు కార్మికులకు రక్షణ కల్పించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ డిపోకు చెందిన హైర్ బస్ కడప జిల్లా మైదుకూరు వెళుతున్న సందర్భంలో డ్రైవర్ మహమ్మద్ పై దాడిని ఖండిస్తూ బుధవారం కర్నూలు ఆర్టీసీ డిపో ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరులో ఇంటిదగ్గర బస్సు ఆపలేదని బస్సు డ్రైవర్ మహమ్మద్ పై దాడి చేయగా తలకు బలమైన గాయాలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. బస్సులో 120 మంది ప్యాసింజర్లు ప్రయాణిస్తుండగా ఎక్కడపడితే అక్కడ ఆపడం ఎలా కుదురుతుందన్న డ్రైవర్ మహమ్మద్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మిగనూరు దగ్గర కూడా డ్రైవర్ పై దాడి చేయడం జరిగిందని గుర్తు చేశారు. అద్దె బస్సు డ్రైవర్ల పై దాడి చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గాయపడిన డ్రైవర్ మెడికల్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు రక్షణ కల్పించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైర్ బస్సు కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య గౌడు, గౌరవ సలహాదారుడు ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి యు శ్రీనివాసులు, జిల్లా నాయకులు రాంబాబు, చెన్నకేశవులు, మద్దిలేటి, మధు, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏరులైపారుతోన్నకల్తీ మద్యం

- అరికట్టడంతో కూటమి సర్కార్ విఫలం
- ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళల నిరసన
- ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తిన ఎస్వీ విజయ మనోహరి





మనగళం, కర్నూలు క్రైం : రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతోందని, అరికట్టడంతో కూటమి సర్కార్ విఫలమైందని వైసీపీ రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి ధ్వజమెత్తారు. ఈ మేరకు కూటమి సర్కార్ తీరును నిరసిస్తూ ఎస్వీ విజయ మనోహరి ఆధ్వర్యంలో బుధవారం కర్నూలు ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళలు నిరసన తెలిపారు. మహిళలు మద్యం సీసాలను ధ్వంసం చేసి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. నారా బ్రాండ్... సర్వం కల్తీ బ్రాండ్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎస్వీ విజయ మనోహరి మాట్లాడతూ కూటమి సర్కార్ కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఆదాయం సమకూర్చడంపైనే ధ్యాస పెట్టారని, ప్రజల ఆరోగ్యాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఏకంగా కల్తీ మద్యం తయారీ కేంద్రాన్ని స్థాపించారని, అదికూడా టీడీపీ నేతలు నిర్వహించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా బెల్టు షాపులను నిర్వహించి చంద్రబాబు కూటమి ప్రభుత్వం మద్యాంధ్రప్రదేశ్ గా తయారు చేశారని మండిపడ్డారు. ఒకవైపు కల్తీ మద్యంతో మరోవైపు బెల్టు షాపులతో పేదల కుటుంబాలను చంద్రబాబు ప్రభుత్వం చిన్నాభిన్నాన్ని చేస్తుందన్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయాలతో పాటు అక్రమ సంపాదన కోసం పేదలను బలికొంటున్నారని ఆమె విమర్శించారు. నారా బ్రాండ్ల మూలంగా ప్రజలు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని, త్వరలో కూటమి సర్కార్ కు గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా ఎస్వీ విజయ మనోహరి హెచ్చరించారు.

## మెడికల్ టీమ్ సిద్ధంగా ఉండాలి

- ప్రధాని మోడీ పర్యటన ముగిసేవరకు సెలవులు రద్దు
- ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు



మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16వ తేదీన కర్నూలుకు రానున్నారని, వైద్య విభాగానికి సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు ఆదేశించారు. ప్రధాని పర్యటన ముగిసే వరకు సెలవులు రద్దు చేస్తున్నామన్నారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని విభాగాల హెచ్ఓడీలతో ఆయన సమావేశమయ్యారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఈ హాస్పటల్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రధాని పర్యటన నేపథ్యంలో మెడికల్ టీమ్ లు సిద్ధంగా ఉంచాలని హెచ్ఓడీలను ఆదేశించారు. సమావేశంలో ఇన్చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటరమణ, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డా.హరిచరణ్, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీస్ డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మనగళం, కర్నూలు సిటీ : ఐద్వా 12వ జిల్లా మహాసభ ల సందర్భంగా మంగళవారం చర్చించి తీర్మానాలు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం కేకే భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎస్. శ్యామల, కే అరుణ మాట్లాడారు. తీర్మానాలు ఇలా ఉన్నాయి. బెల్ట్ షాపులను రద్దు చేయాలి. మద్యం షాపుల సమయాన్ని తగ్గించాలి. చట్టాలు పటిష్టపరిచి అమలు చేయాలి. మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు చేసిన వారిపై శిక్షలు కఠిన తరం చేయాలి. నగరంలో కాలువలు, రోడ్లు, మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలి. విద్యా వైద్యం సామాన్య ప్రజలకు అందేటట్లు చేయాలి. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలలో భాగంగా ఉన్నా పొదుపు రుణాల పై వడ్డీని పొదుపు మహిళ ఖాతాల్లో ప్రతినెల జమ చేయాలి. ఉపాధి పనులను గ్రామీణ ప్రాంతాల్లో 360 రోజులు కల్పిస్తూ పట్టణ ప్రాంతాల్లో కూడా మహిళలకు ఉపాధి పనులు కల్పించాలి. మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చి డ్వాక్రా బజార్లో ఏర్పాటు చేయాలి. రానున్న రోజుల్లో పోరాటాల ద్వారా నూతన కమిటీ పని చేస్తుందని తెలిపారు.

## టాటా గ్రూప్‌లో ఆధిపత్య పోరు.. రంగంలోకి కేంద్రం..?



మనగళం, దేశంలోనే దిగ్గజ సంస్థల్లో టాటా గ్రూప్ ముందు వరుసలో ఉంటుంది. దేశంలోనే అత్యంత విలువైన, విశ్వసనీయ సంస్థగా టాటా గ్రూప్‌కు మంచి పేరుంది. దిగ్గజ పారిశ్రామిక వేత్త రతన్ టాటా సంస్థను దశాబ్దాల పాటు ముందుండి నడిపించారు. గ్రూప్ చైర్మన్‌గా, టాటా ట్రస్ట్స్ అధిపతిగా ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు. అయితే, ఆయన మరణంతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. గ్రూప్ సంస్థల్లో ఉన్న సమన్వయం, వ్యక్తిగత ప్రభావం రతన్ టాటాతోనే కనుమరుగైనట్లు తెలుస్తోంది. సంస్థలో ప్రస్తుతం ఆధిపత్య పోరు కొనసాగుతోందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ దిగ్గజ సంస్థ ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉందని, కేంద్రం జోక్యం చేసుకునే పరిస్థితికి చేరిందని వార్తలొస్తున్నాయి.

## కురువ హనుమంతుకు నివాళి





మనగళం, కల్లూరు : కల్లూరు మండల పరిధిలోని పర్ల గ్రామంలో వైసీపీ నాయకుడు కురువ హనుమంతు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పర్ల గ్రామానికి వెళ్లి కురువ హనుమంతు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కురువ హనుమంతు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వచ్చే ఏడాది జీతాల్లో 9% పెరుగుదల : సర్వే



మనగళం, ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించినప్పటికీ.. వినియోగం, పెట్టుబడులు, విధానపరమైన మద్దతు కారణంగా వచ్చే ఏడాది భారత్ లో ఉద్యోగుల జీతాలు 9 శాతం పెరిగే అవకాశం ఉంది. %ూశీఅ% యాన్యువల్ శాలరీ ఇంక్రీజ్ అండ్ టర్నోవర్ సర్వే ద్వారా ఈ విషయం వెల్లడైంది. 2025లో నమోదైన 8.9 శాతం జీతాల వృద్ధి కంటే.. వచ్చే ఏడాది జీతాలు సుమారు 9 శాతం పెరుగుతాయని సర్వే అంచనా వేసింది. భారత్‌లోని దాదాపు 1,060 సంస్థల నుంచి అభిప్రాయాలను సేకరించింది. ఇందులో 2026లో రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు 10.9 శాతం, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు 10 శాతం చొప్పున జీతాలు పెంచే అవకాశం ఉన్నట్లు తేలింది. అయితే టెక్నాలజీ కన్సల్టింగ్ రంగంలో జీతాల వృద్ధి గతేడాదితో పోలిస్తే కొంత తగ్గుదల కనిపిస్తోంది. ఎగుమతులు తగ్గడం, ఏఐ (కృత్రిమ మేధస్సు) ప్రభావం కారణంగా టెక్నాలజీ కన్సల్టింగ్ రంగాలు మాత్రం జీతాల పెంపు 6.5 శాతానికే పరిమితం చేయనున్నాయి. 2025 ఐటీ కంపెనీలు 7 శాతం జీతాల పెరుగుదలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ఆటోమోటివ్, వాహనాల తయారీలో జీతాల పెంపు 9.6 శాతంగా అంచనాలు ఉన్నాయి. ఇంజినీరింగ్ డిజైన్ సేవల్లో (9.7 శాతం), రిటైల్ (9.6 శాతం), లైఫ్ సైన్సెస్ (9.6 శాతం) జీతాల పెరుగుదల ఉండే అవకాశం ఉందని సదరు సర్వే వెల్లడించింది.

## బంగారం ఆల్‌టైమ్ హై.. తులం రూ.1.26 లక్షలు

మనగళం, ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర నేడు మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ (%ఖూ స్త్రశీజ్ ంష్ట్రబ్సశీఆఅ%) కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూపోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

**– పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



మనగలం, కల్లూరు : ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారని, ఐకమత్యంగా విజయవంతం చేద్దామని పాణ్యం ఎమ్మెల్యే, అసెంబ్లీ కమిటీ చైర్ పర్సన్ గౌరు చరితారెడ్డి పిలుపునిచ్చారు. కల్లూరు మండల పరిధిలోని దూపాడు జాతీయ రహదారిపై ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర షోరూం లో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి జీఎస్టీ తగ్గింపు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ప్రధాని జిల్లా పర్యటన నేపథ్యంలో వెంకటేశ్వర కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాణ్యం నియోజకవర్గ%శీ% నన్నూరు రాఘమయూరి నందు ప్రధాని మోడీ భారీ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో కల్లూరు,ఓర్వకల్లు, మండలాలతోపాటు కల్లూరు అర్బన్ పరిధిలోని 16 వార్డ్ ల ఇంచార్జిలు, కూటమి ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. ప్రధాని మోడీ బహిరంగా సభను ఐకమత్యంగా విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్లు ఎస్కే శ్రీనివాస రావు, సుబ్బయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తడకనపల్లి సర్పంచ్ సహరాబి, సింగిల్ విండో చైర్మన్ లు పర్ల శేఖర్, ఉలిందకొండ ఈవీ రమణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపోగు వెంకట స్వామి, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్ ఫిరోజ్, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, మాదేష్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్లు మండలం టీడీపీ అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, బీజేపీ నాయకులు చెన్నయ్య, సోమ శేఖర్ రెడ్డి, మద్దిలేటి, జనసేనా నాయకులు బజారన్న, ఓర్వకల్లు మండల టీడీపీ సీనియర్ నాయకులు విశ్వేశ్వర రెడ్డి, పియు మాదన్న, కాసాని మహేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు నందు రైతులకు సబ్సిడీ సెనగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న పప్పు శనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ఆవరణంలో వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొగుల దస్తగిరి శనగ విత్తనాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పప్పు సెనగ విత్తనాలు మంజూరయ్యాయని రైతులకు అవసరమైతే ఇంకా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం పప్పు శనగ 25% సబ్సిడీతో రైతులకు ఇస్తున్నదని, ఒక క్వింటాలు పూర్తి ధర 7800/- రూపాయలు అయితే 25 శాతం సబ్సిడీ 1950/- కాగా ఒక క్వింటాకు రైతులు కట్టవలసింది 5850 రూపాయలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, గోరంట్ల మధు, అయ్యప్ప, పురుషోత్తం రెడ్డి, బలరాం, త్రివేద్, పట్టే కృష్ణ, ఎల్లప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్ - హిందూపురం పారిశ్రామిక కారిడార్‌తో రాయలసీమ రతనాల సీమగా మారనుంది

**– కర్నూలులో డ్రోన్ సిటీకి ప్రధాని శంకుస్థాపన, 16న బహిరంగ సభకు భారీ సన్నాహాలు**







మనగళం, పత్తికొండ, అక్టోబర్ 8: రాయలసీమను రతనాల సీమగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రం, కేంద్రం కలసి ముందడుగు వేస్తున్నాయని ఎమ్మెల్సీ, టిడిపి జోన్%-%5 ఇన్‌చార్జి బీద రవీంద్ర యాదవ్ తెలిపారు. బుధవారం పత్తికొండ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఎంపీ బస్తి పార్టీ నాగరాజు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డితో కలిసి పాల్గొన్నారు. డ్రోన్ సిటీ శంకుస్థాపన %-% కర్నూలు చరిత్ర సృష్టించబోతోంది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాని ఐదోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తుండడం రాష్ట్రానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తోందన్నారు. 16న కర్నూలులో ప్రధాని డ్రోన్ సిటీకి శంకుస్థాపన చేయనుండగా, దేశంలో ఇదే మొదటి సిటీగా నిలవనుందని తెలిపారు. అదే రోజు నాలుగు లక్షల మందితో బహిరంగ సభను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓర్వకల్%-%హిందూపురం పారిశ్రామిక కారిడార్ ఓర్వకల్ నుంచి హిందూపురం వరకు పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేస్తూ, వేలాది పరిశ్రమలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులతో ఏర్పడే ఈ పారిశ్రామిక ప్రాజెక్టులు స్థానిక యువతకు వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. శ్రీశైలం అభివృద్ధికి మెగా ప్రాజెక్ట్ తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైలం దేవస్థానాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మెగా ప్రాజెక్ట్‌ను ప్రారంభించనున్నాయని ఆయన వెల్లడించారు.

వైఎస్సార్ కాంగ్రెస్‌పై విమర్శలు ఐదేళ్ల పాలనలో అభివృద్ధి జరగలేదని, తప్పుడు ప్రచారాలతో కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం వైసిపి నేతలకు అలవాటైందన్నారు. “మా ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?” అని రవీంద్ర యాదవ్ సవాలు విసిరారు. పత్తికొండ నియోజకవర్గంలో 68 చెరువులకు నీటిని అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే అని ఆయన గుర్తుచేశారు “చంద్రబాబు ఆశయాలను గౌరవిద్దాం” %-% ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలుపెరగని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తెలిపారు. వారి ఆశయాలను సాకారం చేసేందుకు కార్యకర్తలు బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. “వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పదేళ్ల వెనుకబాటుకు వెళ్లింది. భూదందాలు, ఇసుక దందాలతో కాలం గడిపిన నేతలు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం” అని విమర్శించారు. పత్తికొండలో గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నిర్వహించిన సభకు 40 వేల మంది హాజరయ్యారని, ఈసారి ప్రధాని సభకు రెండు రెట్లు జనసమీకరణ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

బాధలు శెప్పుకోవద్దు, బస్ గంతే!

ఇయ్యాళ్ల, రేపు బాధల్లేని మనిషి మన దునియాల లేడంటే నాకైతే అర్కీస్ నమ్మబుద్ధి గాదు. 'ఎంత చెట్టుకు అంత గాలి' అన్నట్టు.. ఎవ్వల ఐషత్‌కు తగ్గట్టు, ఎవ్వల తాహత్‌కు తగ్గట్టు వాళ్లకు బాధలుండనే ఉంటయి. అయితే బా ధలు బహురకాలని పెద్దలు శెప్పంగ ఇన్న మాట. కొందరు వాటిని బాధలంటే, ఇంకొందరేమో కొత్తగా వాటిని కోరికలంటుంటరు. నా వరకొస్తే.. పేదోళ్లు వడేది బాధలైతే.. పెద్దోళ్లు తమ గొంతెమ్మ కోరికలనే బాధలుగా శెప్పుకుంటరు. 'ఈ బాధ తీరితే సాలు దేవుడా' అని పేదోళ్లు భగవంతునికి మొక్కుకుంటే, 'అబ్బా.. ఇగ గీ ఒక్క కోరిక తీరిస్తే సాలు' అని పెద్దోళ్లు దేవునికి ఆదేశాలిస్తుంటరు. 'నాకొక్క యూరియా బత్త దొరికితే సాలు బిడ్డ, ఇగ నా బాధ వాసినట్టే'నని మొన్న మా ఎల్లన్న చిన్నబాపు శెప్పవట్టిండు. పేదోని బాధ గిట్లుంటే.. 'నేను రెండోసారి గూడ ముఖ్యమంత్రి గావాలె, అది మీ జేతుల్నే ఉంది, మీరు కచ్చితంగా జెయ్యాలె' అని మన రేవంత్ సారసొంటోళ్లు టీచర్లకు ఆదేశాలిస్తుంటరు. ఇసువంటి గొంతెమ్మ కోరికలనే పెద్దోళ్లు తమ బాధలుగా శెప్పుకుంటరు. పెద్దోళ్లు బాధల రూపంలో ఇసొంటి కోరికలను ఎన్నైనా శెప్పుకోవచ్చు గనీ, ఎటొచ్చి పరేషాన్ అంతా నా అసొంటి పేదోళ్లకే. అవును, నా అసొంటోళ్లు 'బాధలు శెప్పుకోవద్దు, బస్ గంతే!' ఎందుకో ఎర్కేనా?

అర్జున్ రెడ్డి సిన్మాలో శివ పాత్రతో ఇండస్ట్రీలో మంచి కమెడీయన్‌గా పేరు తెచ్చుకున్నడు రాహుల్ రామకృష్ణ. మనిషి మస్తు మంచోడు. మంచోడని నేనెందుకు శెప్తున్ననంటే.. 'నా దరిద్రం పోతైపాయె, మంది బాధ మనకెందుకు' అనుకునే ఈ కలికాలంల రాహుల్ రామకృష్ణ మంది కోసం తపనవడ్డడు. ప్రజల కోసం తన్లాట వడ్డడంటే ఏ మనిషైనా మంచోడన్నట్టే గదా! బరాబర్, నూటికి నూరుపాళ్లు మంచోడే. రాష్ట్ర ప్రజలు వడుతున్న బాధలు సూడలేక, చూస్తూ జీర్ణించుకోలేక గత రెండేండ్లుగా దిగమింగుకుంటున్న బాధను దస్రా పండుగు నాడు రాహుల్ రామకృష్ణ ఒక్కసారిగా ఎల్లగక్కిండు. 'రాష్ట్ర ప్రజలు దస్రా పండుగు జరుపుకొనే స్థితిల లేరు, వాళ్లు మస్తు బాధలు వడుతున్నరు.

సారూ.. మీరు మళ్లా రావాలె. పండుగలైనా, పబ్బమైనా అవి మీరుంటేనే' అని సోషల్ మీడియా వేదికగా పోస్టు వెట్టి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లకు ట్యాగ్ జేసిండు. 'బాధలు శెప్పుకోవద్దు, బస్ గంతే!' అని రానే అచ్చినయి అల్లరిమూకలు. పాపం, అదే సోషల్ మీడియా వేదికగా రాయలేని భాషల ఆయనను బండబూతులు తిట్టిన్రు. ఈ అల్లరిమూకల ఎన్క ఎవరున్నరో తెలుసా.. ఇంకెవరుంటరు? ప్రజల బాధలు వట్టనోళ్లు, పాలకుల మోచేతి నీళ్లు తాగేటోళ్లే. ఇండస్ట్రీలోని ఓ పెద్దమనిషి ఏకంగా రాహుల్ రామకృష్ణకు పోన్జెయ్యనే జేసిండట! 'పలానా పోస్టు డిలిట్ జేస్తవా, చెయ్యవా?, చెయ్యకుంటే నీ కథ ఇక్కడికే ఫుల్‌స్టాప్' అని బెదిరించిండట! ఇంకేం జేస్తడు. పాపం చిన్న చిన్న క్యారెక్టర్లు జేస్కుంటే గానీ బతుకలేని రాహుల్ రామకృష్ణ సోషల్ మీడియా పోస్టును తీసేసిండు. ఇదిట్లా ఉంటే, ఇంకో ముచ్చట సూడుర్రి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటకు చెందిన మానుక లక్ష్మణ్ బతుకుదెరువు కోసం బైటిదేశం బోయి సొంతూరుకు తిరిగొచ్చిండు. సొంతం మూడెకరాలు, కౌలుకు రెండెకరాలు, మొత్తం ఐదెకరాలల్ల వరి పంటేసిండు. ఆ పంట కోసం 10 బత్తాల యూరియా అవసరం బడ్తే.. కాలుగాలిన పిల్ల లెక్క అటూ ఇటూ దిర్గిండు. తిర్గంగ తిర్గంగ ఆఖరికి రెండు బత్తాల యూరియానే దొరికింది. తిర్గీ తిర్గీ మొసకొచ్చిన లక్ష్మణ్ యూరియా లేకుంటే తన పంట ఎక్కడ దెబ్బతింటదోననే బాధను మీడియా ముంగట వీడియో రూపంల ఎల్లవోసుకున్నడు. అది సోషల్ మీడియాలో శెక్కర్లు కొట్టడంతో తన ఇంటికి రానే అచ్చిన్రు పోలీసోళ్లు. పొద్దుననంగా వట్కపోయి లక్ష్మణ్ మీద ఓ కేసు వెట్టి ఆరింటిదాన్క టౌన్లనే కూసోవెట్టిన్రు. 'బాధలు.. శెప్పుకోవద్దు, బస్ గంతే' అన్నట్టుగా బెదిరించిన్రు. ఎల్లారెడ్డిపేటకు చెందిన తతిమా రైతులు లక్ష్మణ్ దిక్కు నిలవడటంతో పోలీసులకు ఏం పొద్దువోక పొద్దాకిజామున లక్ష్మణ్‌ను ఇంటికి దోలిన్రు. నిన్నటికి నిన్న.. ఒక లక్కీ డ్రా వార్త సోషల్ మీడియాల గిరగిరా శెక్కర్లు గొట్టింది. ఆ వార్త సారాంశం ఏమంటే.. 'రూ.500లకే, రూ.16 లక్షల ప్లాట్' అని. నీయవ్వ గీ ముచ్చటేందో అస్సలుందని వాట్సాప్‌ల అచ్చిన ప్రకటన మీదున్న నంబర్ జూసి పోన్‌గల్పిన. ప్లాట్ ఓనర్ పేరు కంచర్ల రాంబ్రహ్మం అట. నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని దుగునవెల్లి ఊరికి చెందిన రాంబ్రహ్మం 2019, కరోనా కాలంల నల్గొండ పట్టణంల రూ.32 లక్షలు వెట్టి ఈఎంఐ కింద ఒక ఇల్లు గొన్నడు. ఓ ప్రైవేటు పార్మసీలో చిన్న కొలువు జేస్కునే రాంబ్రహ్మం మూణ్నాలుగేండ్లు ఈఎంఐ మంచిగనే గట్టిండు గనీ, తర్వాత ఏదో అడ్డమొచ్చి ఈఎంఐ మలాద వడ్డది. అదెట్లా గట్టాల్నో దెల్వక క్రెడిట్ కార్డులను గూడ వాడుకున్నడు. అటు ఈఎంఐ, ఇటు క్రెడిట్ కార్డు బిల్లులు కట్టలేక రెండు పైసల మిత్తి చొప్పున అప్పు గూడ దూస్కచ్చిండు. ఏడాది దాన్క ఎట్లనో గట్ల మా ఎల్లదీస్కుంటొచ్చిండు గనీ, ఏడాది దాటినంక అప్పులొల్ల బాధలు ఎక్కువైనయి. ఇగేం జెయ్యాల్నో తెల్వక చౌటుప్పల్ పరిధిలో తనకున్న 66 గజాల ప్లాట్‌లో ఉన్న చిన్న రేకుల షెడ్డును అమ్మకానికి వెట్టిండు. అమ్మకానికి వెట్టి సరిగ్గా రెండేండ్లు కావస్తున్నది. అయినా.. పాపం, ఆ ప్లాట్ అమ్ముడువోలేదు. అప్పులొల్లు ఇంటికి వస్తనే ఉన్నరట! 'వాళ్లను మోసం చేయొద్దనుకున్న రాంబ్రహ్మం అప్పులొల్లకు నవంబర్ 31వ తారీఖు గడువు వెట్టిండు. ప్లాట్ అమ్ముడువోతే గానీ అప్పు కట్టలేని పరిస్థితిల ఉన్న రాంబ్రహ్మం మెదడుల 'లక్కీ డ్రా' ఆలోచన వుట్టిందట! 'బ్రహ్మం భాయ్.. రెండేండ్లయినా నీ ప్లాట్ ఎందుకు అమ్ముడువోతలేదే. దీనికి గల కారణాలను నువ్వేమన్న శెప్పదల్సుకున్నవా' అని నేనడిగితే%ూ% ఫోన్లనే రెండు శేతులెత్తి దండం పెట్టవట్టిండు. ఆయన బాధేందంటే.. నవంబర్ 2వ తారీఖున డ్రా ఉన్నదట. ఇప్పటికీ 1100 కూపన్లు అమ్ముడువోయినయట. పైసలు గూడ ఓ ఐదారు లక్షల దాన్క మా అచ్చినయట. అచ్చిన పైసల్ అచ్చినట్టు అప్పులు గూడ కడుతున్నడట. 'అన్నా.. అసలే నా అద్రుట్టం మంచిగలేదే ఇప్పుడు. అరటి పండు తిన్నా పండ్లిరిగుతున్నయి. రెండేండ్ల కిందనే ప్లాట్ ఫర్ సేల్ అని బోర్డు వెట్టిన. కావాల్నంటే నా ప్లాట్ సుట్టుముట్టోళ్లను గూడ అడిగి తెల్సుకో. ఇంకా సుట్టాలకు, దోస్తులకు, అందరికీ జెప్పిన ప్లాట్ అమ్ముతున్నని. అయినా ఒక్కల్‌గూడ ప్లాట్ కొనేటందుకు ముందుకురాలె. ఇగ జేసేదేం లేక 'లక్కీ డ్రా' వెట్టిన. ఇగ మీరే అర్థం జేస్కోర్రి గనీ, నా నోరునెందుకే మురికి జేస్తరు' అని బాధపడవట్టిండు. ఆయన మాటలిన్న నాకు గత రెండేండ్లుగా రియల్ ఎస్టేట్ పడివోయిన విషయం నాకు మతికొచ్చింది. కానీ, బాధలు శెప్పుకోవద్దు, బస్ గంతే!

## భారతప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయండి ఎమ్మెల్యే కోట్ల





మన గళం బేతంచర్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఈ రోజు కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జీలతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను తమవిగా తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలి. ప్రతి ఇంటికి కూటమి పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేర్చే దిశగా కృషి చేయాలి అని అన్నారు. అలాగే ఈ నెల 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటించనున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమం విజయవంతం కావడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## సున్నిపెంట లో వన్యప్రాణి వారోత్సవాలు విజయవంతంగా ముగిసింది








మనగలం : శ్రీశైలం రేంజ్ తరుపున దసరా పండుగ సందర్భంగా, సున్నిపెంట మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించినారు,విజేతలకు బహుమతులను అటవీశాఖ అధికారులు అందజేశారు.అలాగే విషెడోమ్ స్కూల్ స్కూల్, సున్నిపెంట యందు విద్యార్థులకు వన్య ప్రాణి వారోత్సవాల సందర్భంగా డ్రాయింగ్,వ్యాసాలు నిర్వహించారు,విజేతలకు స్కూల్ %ఎవీ% మరియు అటవీశాఖ అధికారులచేత బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం శ్రీ. . పరమేశ్వలు సారథ్యంలో శ్రీ.. బషీర్ అహమ్మద్ ,శిఖర%శీ% వారు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ మదన్ ,, జయరాజ్, శ్రీ రాములు, ఫారెస్ట్ సిబ్బంది,పాల్గొన్నారు వారంతపు వన్య ప్రాణి వారోత్సవాలు 02.10.2025 నుండి 08.10.2025 వరకు విజయవంతంగా ముగిసింది.

## కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యుడిగా నియమితులైనందుకు గూడూరు మండల వైఎస్ఆర్సిపి నేతలు సన్మానం





మన గళం గూడూరు: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యుడిగా కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి నియమితులు కావడం తో బుధవారం కోడుమూరు నియోజవర్గ వైయస్సార్సీపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ గూడూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డికు శాలువాలు పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. కోట్ల హర్షవర్ధన్ రెడ్డి తో పాటు డాక్టర్ ఆదిమూలపు సతీష్ ను గూడూరు మండల నాయకులు శాలువాలు పూలమాలలు వేసి సత్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ నాయకత్వంలో గూడూరు మండల నాయకులు అందరం కష్టపడి వైఎస్ఆర్సిపి పార్టీని కోడుమూరు నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసి తిరిగి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని డాక్టర్ ఆదిమూలపు సతీష్ కోడుమూరు ఎమ్మెల్యే చేసుకుంటామన్నారు. అందరం ఐక్యంగా ముందుకు సాగుతూ స్థానిక సంస్థల ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ జెండాను ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునితమ్మ, రైతు విభాగం జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి నరసింహారెడ్డి, మండల కన్వీనర్ రామాంజనేయులు, మద్దిలేటి రెడ్డి, తిమ్మారెడ్డి, జిల్లా కార్మిక శాఖ కార్యదర్శి దివాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి మాధవస్వామి, గూడూరు మండల ట్రెజరీ రామచంద్రుడు, మునగాల సర్పంచ్ గోపాలు, దౌలత్ భాష, కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బన్న, బడే సాహెబ్, రాముడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన



మన గళండోన్ మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు %చీ=ావీ ాజు=ా% ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో బ్యాంకు లింకేజ్ డిపిఎం రంగారావ్ గారు హాజరై ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలు, సైబర్ నేరాల గురించి ఆర్థిక అక్షరాస్యత %జ=ా% లకు అవగాహన కల్పించారు ప్రతి కుటుంబం ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండి ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయము ఖర్చులు పోను మిగులు ఆదాయంలో పొదుపులో అలవర్చుకోవాలని తెలియజేశారు ప్రతి కుటుంబంలో ప్రతినెల పొదుపులు అలవాటు పొదుపులు పెంచుకోవాలని తెలియజేశారు, అలాగే కుటుంబంలో జరుగు ఖర్చులు తగ్గించుకోవాలని తెలిపారు. నగదు రహిత లావాదేవీలు జరపాలని, సైబర్ నేరాలకు చెక్కు పెట్టాలని జాగ్రత్త వహించాలని తెలియజేశారు. సి ఆర్ పి లు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పొదుపు మహిళలకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించాలని వారు తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షులు వరలక్ష్మి హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో %ఋావీ దీూ% రంగారావ్, %ఋావీ ×దీ% హనుమాన్ నాయక్, %ూావీ దీూ% యల్లయ్య, %ూావీ% మళ్ళీ కార్జున, సీసీ లు ఆచారి, యాపిలయ్య, నాగ రత్నమ్మ, శేఖర్ హాజరయ్యారు.

# రెడ్‌క్రాస్ సమాజ సేవా విస్తరణ దిశగా అడుగులు

– రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నిక






మనగళం, నంద్యాల టౌన్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఏజీఎం సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇన్చార్జ్ రెడ్ క్రాస్ చైర్మన్, డీఆర్ఓ రాము నాయక్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఏజీఎం సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్వో రాము నాయక్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయడం, సమాజ సేవలను విస్తరించడం లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. పాత కమిటీలోని కొంతమంది సభ్యులతో పాటు పట్టణంలోని ప్రముఖ వైద్యులను, విద్యాసంస్థల ప్రతినిధులను చేర్చి కొత్త కమిటీని రూపుదిద్దారన్నారు. అలాగే, కొంతమంది పట్టణ ప్రముఖులను ఎక్స్-ఆఫీషియో సభ్యులుగా చేర్చనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నికవ్వగా, వైస్ చైర్మన్‌గా డాక్టర్ మమతారెడ్డి, కోశాధికారిగా డి. నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మేనేజ్మెంట్ కమిటీలో డాక్టర్ ఆరిఫా భాను, డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ నెరవాటి అరుణకుమారి, ఉస్మాన్ బాషా, పేరుసోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాకృష్ణయ్య, శ్రీశైలం నాగశేషయ్య, యాకూబ్ తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర కమిటీ తరఫున రాష్ట్ర కోశాధికారి రామచంద్ర రాజు అబ్జర్వర్‌గా హాజరయ్యారు. కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కే.జీ. గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ ప్రస్తుత జిల్లా సెక్రటరీ, కలెక్టరేట్ ఏఓ శుభకర్, జిల్లా కోఆపరేటివ్ డివిజన్ అధికారి (ఎన్నికల అధికారి) జానకిరాముడు, సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరిస్తాం : చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించే దిశగా కృషి చేస్తామన్నారు. ప్రతి కాలేజీ, ప్రతి పాఠశాల, జూనియర్ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ యూనిట్లను ఏర్పాటు చేస్తామన్నారు. విపత్కర పరిస్థితుల్లో సహాయక సైన్యంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. పట్టణంలోని వైద్యులు, విద్యాసంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ సభ్యులతో సమన్వయంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని దస్తగిరి పర్ల తెలిపారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలకు సహకరించిన జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులకు, రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రతినిధులకు, జిల్లా రెడ్ క్రాస్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఆరోగ్య సూత్రాలు పాటించాలి




మనగళం, నంద్యాల టౌన్ : ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆర్ వెంకటరమణ సూచించారు. నంద్యాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాంధీ నగర్ మీటింగు హాల్ లో డీఎం అండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు దోమకాటుతో వస్తుందని, ఈ విషయాలపై ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు దోమకాటుకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలుపాలన్నారు. జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధి లక్షణాలను వివరించి చైతన్య పరచాలని సూచించారు. ప్రతి శుక్రవారం ప్రజలు ఫ్రై డే డ్రై డే పై నిర్వహించేలా చైతన్య పరచాలని చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్, మలేరియా అధికారి సి చంద్రశేఖర్, సహాయ జిల్లా అధికారి కె సత్యనారాయణ, మలేరియా ఆఫీసు సిబ్బంది, సూపర్ వైజర్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం - అవగాహన కార్యక్రమం

మనగళం, వెల్దుర్తి, అక్టోబర్ 8: కర్నూలు జిల్లా వెల్దుర్తి ప్రాజెక్టు రామలకోట సెక్టర్‌లోని కాలుగొట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈరోజు అంశంగా పై అవగాహన సదస్సు నిర్వహించారు.

కార్యక్రమంలో లూక్ గారు, సూపర్వైజర్ శ్రీదేవి గారు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై, 1000 డేస్ కేర్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లులకు పలు విషయాలు వివరించారు.

ఆమె మాట్లాడుతూ ఁపిల్లలకు జననం తర్వాత ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి ఏడో నెల నుండి అదనపు ఆహారం ఇవ్వాలని, రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు. అలాగే బిడ్డలకు %దీజ+, ఙూ%, పోలియో, మీజిల్స్ వంటి టీకాలు సమయానికి వేయాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు నాలుగు నెలల నుంచి రిజిస్ట్రేషన్ చేసుకుని, అంగన్వాడి కేంద్రం ద్వారా బాల సంజీవిని కిట్లు, గుడ్లు, పాలు, ధాన్యాలు తీసుకోవాలని సూచించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు నెయ్యి, పోషకాహారం ఇవ్వడం, శుభ్రత పాటించడం (హ్యాండ్‌వాష్ అలవాటు) వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్నప్రాసన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మెర్సీ, జయశ్రీ, సురేష్, హారిక, శ్వేత, మధు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కామేశ్వరి, శాంత,




లక్ష్మీదేవి, హెల్పర్లు నాగేంద్రమ్మ, రాధిక, మహేశ్వరి, అలాగే గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లులు పాల్గొన్నారు




# నరేంద్ర మోడీ గారికి ధన్యవాదములు తెలిపిన డోన్ బీజేపీ నాయకులు




మన గళండోన్ నంద్యాల పార్లమెంటు డోన్ నియోజకవర్గం నందు కేంద్రీయ విద్యాలయం లో నూతన తరగతులు ప్రారంభోత్సవమునకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని ప్రారంభోత్సవము చేయడము జరిగింది. డోన్ లో కేంద్రీయ విద్యాలయం రావడం డోన్ ప్రజల అదృష్టం అని, కేంద్ర ప్రభుత్వం కు ధన్యవాదములు తెలిపారు., నేటి నుండి పిల్లలకు తరగతులు ప్రారంభం అవుతాయి అని స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డోన్ %=ఙూ% నరసింహులు, డోన్ %జఱ% ఇంతియాజ్ బాషా,భారతీయ జనతా పార్టీ నాయకులు కొత్త కాపు హేమ సుందర్ రెడ్డి ఆర్మీ రామయ్య మద్దిలేటి. ఫ్యాపిలి మండల దామోదర్ నాయుడు, బాలరాజు. సీనియర్ నాయకులు బీవీ సుబ్బారెడ్డి మహిళా నాయకురాలు శిల్ప జ్యోతి రెడ్డి. తాడి రామకృష్ణారెడ్డి హరి. లక్ష్మీనారాయణ, నరసింహులు దొరపల్లి. శివ, కోడి అశోక్ కుమార్, బేతంచెర్ల బాలరాజు, వెంకటేశ్వర్లు, రాజ్ పుత్ కమలేష్, హరి నాయుడు, రామచంద్ర నాయుడు మరియు స భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి నాయకులు కార్యకర్తలు. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం చేశారు




# అమ్మకాల ఒత్తిడి.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..!



మనగళం, దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయ. ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా అన్ని రంగాల్లో అమ్మకాలు కనిపించాయి. దాంతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు ఉదయం ఫ్లాట్‌గానే మొదలయ్యాయి. ఆ తర్వాత మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి స్వల్పంగా కోలుకోవడంతో భారీ నష్టాల నుంచి బయటపడ్డాయి. ఉదయం 81,899.51 పాయింట్ల ప్రారంభమైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,646.08 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. అత్యధికంగా 82,257.74 పాయింట్ల గరిష్టానికి పెరిగింది. చివరకు 153.09 పాయింట్లు తగ్గి.. 81,773.66 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 62.15 పాయింట్లు తగ్గి 25,046.15 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4శాతం పతనమయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.7 శాతం, ఐటీ 1.5శాతం లాభపడ్డాయి. ఇక రియాల్టీ, టెలికాం, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో 0.3శాతం నుంచి 2శాతం వరకు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, జియో ఫైనాన్షియల్, ఓఎన్‌జీసీ, ట్రెంట్ నష్టాల్లో ముగియగా.. టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, మ్యాక్స్ హెల్త్‌కేర్ లాభపడ్డాయి. రూ.695.83 ఫ్లోర్ ధరతో క్యూఐపీని ప్రారంభించిన తర్వాత అనంత్ రాజ్ షేర్లు 5శాతం తగ్గాయి. రూ.707 కోట్ల విలువైన ఆర్డర్ల తర్వాత సాత్విక్ గ్రీన్ ఎనర్జీ షేర్లు 10శాతం వృద్ధి చెందింది. క్యూవన్ లాభం 67శాతం పెరిగినప్పటికీ మంగళసూత్ర షేర్ల శ్రింగర్ హౌస్ 2శాతం పతనమయ్యాయి. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి నీలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర 11శాతం పెరిగింది. ది కార్డ్ కంపెనీతో సహకారంతో డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ షేర్ ధర 5శాతం పెరిగింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ క్యూ2 హోల్‌సేల్స్ 24.2శాతం తగ్గడంతో టాటా మోటార్స్ షేర్లు 2.5శాతం పడిపోయాయి. క్యూ2లో రూ.4,570 కోట్ల ప్రీసేల్స్ ఉన్నప్పటికీ లోధా డెవలపర్స్ షేర్లు 1.5శాతం తగ్గాయి. త్రైమాసిక గణాంకాలు మెరుగ్గా ఉండడంతో టైటాన్ షేర్లు 4శాతం పెరగ్గా.. బార్వాహ్ ప్లాంట్‌లో తయారీ ప్రారంభించడంతో అసోసియేటెడ్ ఆల్కహాల్, బ్రూవరీస్ షేర్లు దాదాపు 3శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్, ఆర్‌బీఎల్ బ్యాంక్, ఎంఆర్ఎఫ్, హీరో మోటోకార్ప్, కెనరా బ్యాంక్, గాబ్రియేల్ ఇండియా, యాత్ర ఆన్‌లైన్, అథర్ ఎనర్జీ, టైమెక్స్ గ్రూప్, ఇంద్రప్రస్థ మెడికల్, నెట్‌వెబ్, ఐనాక్స్ గ్రీన్, జీఆర్ఎం ఓవర్సీస్, వీ2 రిటైల్ వంటి 120 కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.

# గోల్డ్ లోన్ల జోరు.. 2026 నాటికి రూ.15లక్షల కోట్లకు మించి..!

మన గళం: భారత్‌లో గోల్డ్ మార్కెట్ 2026 మార్చి నాటికి రూ.15లక్షల కోట్లను అధిగమిస్తుందని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అంచనా వేసింది. గత కొన్ని నెలలుగా బంగారం ధరలు స్థిరంగా పెరగడం, అన్ని సమయాలలో గరిష్ట స్థాయికి చేరుకోవడం వేగవంతమైన వృద్ధికి కారణం. ఐసీఆర్ఏ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కో-గ్రూప్ హెడ్ (ఫైనాన్షియల్ సెక్టార్ రేటింగ్స్) ఏఎం కార్తీక్ మాట్లాడుతూ.. వ్యవస్థీకృత గోల్డ్ లోన్ మార్కెట్ పరిమాణం 2027 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.18 లక్షల కోట్లకు పెరగవచ్చని పేర్కొన్నారు. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ బంగారు రుణ పోర్ట్‌ఫోలియో 30 నుంచి 35శాతానికి పెరగవచ్చని నివేదిక తెలిపింది. భారీగా పలుకుతున్న బంగారం ధరలు, అన్‌సెక్యూర్డ్ రుణ ఉత్పత్తుల్లో నెమ్మదిగా వృద్ధి చెందడం దీనికి కారణం. ఇవి సాధారణంగా ఒకే రుణగ్రహీత విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటాయి. ఈ రంగంలో అనేక కంపెనీల వైవిధ్యీకరణ, దేశంలో అందుబాటులో ఉన్న పెద్ద మొత్తంలో ఉచిత బంగారం నిల్వలు ఈ వృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడతాయని కార్తీక్ అన్నారు. ప్రధానంగా బంగారం ధరలు పెరగడం వల్ల వృద్ధి జరిగినప్పటికీ.. 2020-2025 ఆర్థిక సంవత్సరంలో పూచీకత్తుగా ఉంచుకున్న బంగారం టన్నులు 1.7 శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (%జూ+=%) వద్ద స్వల్పంగా పెరిగాయి. ఈ కాలంలో సగటు రుణ పరిమాణాలు రెండింతలయ్యాయి. 24-25 ఆర్థిక సంవత్సరంలో బంగారు రుణాలు సుమారు 26శాతం సీఏజీఆర్ వద్ద విస్తరించి.. మార్చి 2025 నాటికి 11.8 ట్రిలియన్లకు చేరుకున్నాయి.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఒక అడుగు ముందుకు వేయవలసి వచ్చింది.

మన గళం, సినిమా : రాశి ఖన్నా .. వెండితెరపై అందాల జలతారు. పాలసరస్సులో తెల్ల తామరలాంటి రాశి ఖన్నాకి అభిమానులు పెరగడానికి ఎక్కువ కాలం పట్టలేదు. అందం .. అమాయకత్వం కలగలిసినట్టుగా ఉండటమే రాశి ఖన్నాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఆమె తన కెరియర్ ను మొదలుపెట్టిన కొత్తలో, అవకాశాల కోసం తొందరపడినట్టుగా కనిపించలేదు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలనే పోషిస్తూ వెళ్లింది. ఈ ప్రయత్నంలో కొన్ని విజయాలు ఆమె ఖాతాలో చేరిపోయాయి. తొలినాళ్లలో రాశి ఖన్నా పెద్దగా స్కిన్ షో కూడా చేయలేదు. అయితే స్కిన్ షో చేయడానికి ఏ మాత్రం మొహమాటపడని కొంతమంది హీరోయిన్స్ నుంచి పోటీని తట్టుకోవడానికీ, బాలీవుడ్ దిశగా అడుగులు వేయడానికి రాశి ఖన్నా కూడా గ్లామర్ డోస్ పెంచే విషయంలో ఒక అడుగు ముందుకు వేయవలసి వచ్చింది. అయినా టాలీవుడ్ వైపు నుంచి ఆశించిన స్థాయిలో ఆమె ముందుకు వెళ్లలేదు. అందుకు కారణం వరుసగా ఫ్లాపులు ఎదురవుతూ ఉండటమే. ఈ నేపథ్యంలో 2022 తరువాత ఆమె తెలుగులో చేసిన సినిమా ఒకటి ఈ నెల 17వ తేదీన థియేటర్లకు వస్తోంది. ఆ సినిమా పేరే 'తెలుసుకదా'. సిద్ధూ జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకి నీరజ కోన దర్శకత్వం వహించారు. మరో కథానాయికగా శ్రీనిధి శెట్టి కనిపించనుంది. చాలా గ్యాప్ తరువాత వస్తున్న రాశీ ఖన్నాకీ, 'జాక్' ఫ్లాప్ తరువాత వస్తున్న సిద్ధూకి ఈ సినిమా ఫలితం చాలా కీలకమనే చెప్పాలి.



# సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



మన గళం, సినిమా : గత ఏడాది చిన్న సినిమాగా విడుదలై అంచనాలు మించి భారీ విజయాన్ని సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా కాంబో మళ్లీ రిపీట్ కానుందన్న వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రేక్షకులతో బాగా కనెక్ట్ అయ్యేలా తెరకెక్కిన ఆ చిత్రానికి దర్శకత్వం వహించిన యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ యదు వంశీ , నిర్మాత నిహారిక కొణిదెల మళ్లీ కలిసి కొత్త ప్రాజెక్ట్ కోసం చర్చలు జరుపుతున్నారని సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఈ కొత్త సినిమా 2026లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కనుంది. 'కమిటీ కుర్రోళ్లు' విజయం తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది. కమిటీ కుర్రోళ్లు' సినిమాకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ సినిమాతో 11 మంది హీరోలు , 4గురు హీరోయిన్‌లు తెలుగు తెరకు పరిచయం అయ్యారు. రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.18.5 కోట్లు థియేట్రికల్ వసూళ్లు , రూ.6 కోట్లు నాన్ థియేట్రికల్ బిజినెస్ సాధించి మొత్తం రూ.24.5 కోట్లు రాబట్టి సెన్సేషన్ సృష్టించింది. అవార్డుల రేసులో కూడా 'కమిటీ కుర్రోళ్లు' దుమ్ము రేపింది. సైమా 2025లో ఈ చిత్రం ఘన విజయం సాధించింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెల, బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా సందీప్ సరోజ్ అవార్డ్ అందుకున్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో కూడా రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను దక్కించుకుంది. జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుతో పాటు ఉత్తమ డెబ్యూ డైరెక్టర్ అవార్డు యదు వంశీ దక్కించుకున్నాడు. ఇక ప్రస్తుతం పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.2 గా మరో ప్రాజెక్ట్ ఇటీవలే ప్రారంభమైంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో సంగీత్ శోభన్ , నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. ఫ్యాంటసీ%-%కామెడీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.

# అందాల రాకుమారికి పెరుగుతున్న ఆఫర్లు!



మన గళం, సినిమా : కొంతమంది హీరోయిన్లకు స్టార్ హీరోల జోడీకట్టే ఛాన్స్ ఆరంభంలోనే వస్తుంది. మరికొంత మంది హీరోయిన్స్ కి అలాంటి అవకాశాలు కాస్త లేట్ గా వస్తాయి. ఇంకొంతమంది హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాలలో వేషాల కోసం తొందరపడకుండా, నిదానంగా తమ కెరియర్ ను కొనసాగిస్తూ ఉంటారు. అలాంటివారి ప్రతిభకు అదృష్టం తోడైతే భారీ సినిమాలు నేరుగా వచ్చి పలకరిస్తాయి. సంచలన విజయాన్ని దోసిట్లో పెడతాయి. అలాంటి హీరోయిన్స్ లో ఒకరిగా రుక్మిణి వసంత్ కనిపిస్తుంది. 'సప్త సాగరాలు దాటి' సినిమా చూసినవారు, అమ్మాయి ఎంత పద్ధతిగా ఉంది అనుకున్నారు. ఈ మధ్య కాలంలో చీరకట్టులో ఇంత అందంగా ఉన్న హీరోయిన్స్ ను చూడలేదని చెప్పుకున్నారు. అయితే ఈ అమ్మాయి చీరకట్టులోనే బాగుంటుందనే అభిప్రాయాలు పెరుగుతూ ఉండటంతో, ఆ ముద్ర నుంచి బయటపడటానికి .. గ్లామరస్ గా మెరవడానికి రుక్మిణి ప్రయత్నం చేస్తూ వచ్చింది. సరిగ్గా ఆ సమయంలో వచ్చిన 'కాంతార చాప్టర్ 1' ఆమె ముచ్చట తీర్చింది. ఈ సినిమాలో యువరాణి పాత్రలో ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ బద్ధకాన్ని వదిల్చి వేస్తోంది. ఈ నేపథ్యంలో కన్నడతో పాటు, తెలుగు .. తమిళ భాషల్లో ఆమెకి ఆఫర్లు పెరుగుతున్నట్టుగా తెలుస్తోంది. తెలుగు ఆడియన్స్ మాత్రం వెంకటేశ్ .. పవన్ కల్యాణ్ .. ప్రభాస్ వంటి సీనియర్ స్టార్ హీరోల సరసన నాయికగా ఈ బ్యూటీ సరిగ్గా కుదురుకుంటుందని అభిప్రాయ పడుతున్నారు. త్వరలోనే వారి ముచ్చట తీరుతుందేమో చూడాలి. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ జోడీగా 'డ్రాగన్' చేస్తున్న సంగతి తెలిసిందే.



# హాట్ టాపిక్‌గా కిరణ్ అబ్బవరం కామెంట్స్


మన గళం, సినిమా : ఎస్ఆర్ కళ్యాణమండపం సినిమాతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. ఈ మూవీ తర్వాత బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులు చేస్తూ బిజీగా ఉన్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ త్వరలోనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది కిరణ్ అబ్బవరం టీం. అయితే ఓ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో కిరణ్ అబ్బవరం చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. నాన్ తెలుగు హీరోల సినిమాలు తరచూ తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదలవుతుంటాయి. కానీ తెలుగు యాక్టర్లు మాత్రం ఇతర ప్రాంతాల్లో సినిమాలు విడుదల చేసుకోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నాడు. గతేడాది దీపావళికి రిలీజైన చిత్రం . బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. అయితే తమిళనాడులో (డబ్బింగ్ వెర్షన్)మాత్రం విడుదల కాలేదు. దీంతో అంతా షాకయ్యారు. తమిళనాడులో విడుదల చేయాలని చాలా ప్రయత్నించామన్న కిరణ్ అబ్బవరం ఆ టైంలో పడ్డ ఇబ్బంది గురించి షేర్ చేసుకున్నాడు. కఠినమైన వాస్తవం ఏమిటంటే మాకు తమిళనాడులో స్క్రీన్లు దొరకవని చెప్పారు. మొదటి వారం ముగిసే వరకు అసలు తెలుగు వెర్షన్‌కు కూడా సరైన స్క్రీన్లు దొరకలేదు. ఆ తర్వాత ప్రేక్షకుల నుంచి డిమాండ్ ఉన్నప్పటికీ మాకు 10 స్క్రీన్లు మాత్రమే దొరికాయన్నాడు కిరణ్ అబ్బవరం.

# విడుదల తేదీని ప్రకటించిన కార్తీ 'వా వాతియర్'

మన గళం, సినిమా : స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పలుసార్లు వాయిదా పడుతూ వస్తుంది. అయితే ఈ తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ఎట్టకేలకు ప్రకటించింది. ఈ సినిమాను డిసెంబర్ 05న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్ధార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.



# కంప్లీట్ మేకోవర్..
# గ్లామర్ డోస్ పెంచేసిన కళ్యాణి ప్రియదర్శన్




మన గళం, సినిమా : లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. కోలీవుడ్ నటుడు రవిమోహన్ నటిస్తున్న ఫాంటసీ ఫిల్మ్ %+వఅఱవ%. మేకర్స్ ఈ మూవీ నుంచి %ూఎంఱ-ూఎంఱ% అంటూ సాగే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. కలర్‌ఫుల్‌గా సాగుతున్న ఈ పాటను చూసి స్టన్ అవుతున్నారు నెటిజన్లు. దీనిక్కారణం ఏంటనుకుంటున్నారా..? ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు %+వఅఱవ% కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చింది.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్





మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ నెల 16 వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏర్పాట్లను పరిశీలించారు. నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 11 ప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ఆ ప్రదేశాలను పరిశీలిస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణం, బ్యారికేడింగ్, బహిరంగ సభకు వచ్చేందుకు వీలుగా కనెక్టివిటీ రోడ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. మెయిన్ వెన్యూ, గ్రీన్ రూమ్స్, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పబ్లిక్ మీటింగ్, పార్కింగ్, హెలిప్యాడ్, అవసరం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నన్నూరు గ్రామ సచివాలయంలో జిల్లా వైద్యాధికారులతో చర్చించారు. 11 పార్కింగ్ ప్రాంతాల్లో 2 బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ లు, మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. బహిరంగ సభ ప్రదేశంలో వీఐపీ ల కొరకు 10 పడకల హాస్పిటల్, ప్రజల కొరకు 20 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్, ఓర్వకల్లు పీహెచ్ సీల వద్ద స్పెషలిస్ట్ డాక్టర్స్, ఎమర్జెన్సీ మెడికల్ టీమ్, మందులు, స్ట్రెచర్, వీల్ చైర్, అవసరమైన మెడికల్ పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఎటువంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఏర్పాట్లపై సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ తో కలెక్టర్ చర్చించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, డిపిఓ భాస్కర్, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి హామీ ఇవ్వండి

**- ప్రధాని మోడీకి కేపియస్ అధినేత శ్రీహర్ష విజ్ఞాపన**



మనగళం, కర్నూలు సిటీ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష బుధవారం లేఖ రాశారు. ఈ నెల 16న ప్రధానమంత్రి కర్నూలు జిల్లాకు విచ్చేయనున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ, తొలి అధికారిక పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇది జిల్లా చరిత్రలో నిలిచిపోయే చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. అయితే ఇది సాధారణ పర్యటనలాగ మిగిలిపోకూడదని, జిల్లా ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా ఉండాలని కోరారు. దశాబ్దాల కలగా ఉన్న జిల్లా గుండెకాయలాంటీ గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణంపై వాగ్దానం చేయాలని విజ్ఞప్తి చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు ద్వారా కర్నూలు నగర ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం లభించడమే కాకుండా, జిల్లా రైతులకు పుష్కలంగా సాగునీరు అందుబాటులోకి వస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన జలవనరులు లభిస్తాయని లేఖలో శ్రీహర్ష ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కూడా శ్రీహర్ష లేఖ రాశారు. కూటమి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఈ సమయంలో, కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా గుండ్రేవుల ప్రాజెక్టు అంశాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రాజెక్టు పూర్తికి వాగ్దానం చేయించాల్సిందిగా ఆయన లేఖలో విన్నవించారు.

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించిన ఎంపీ



మనగళం, పగిడ్యాల : కలుషిత నీరు తాగి రోగాల భారినపడితే ఎవరు బాధ్యులనీ, సమ్మర్ స్టోరేజ్ ను శుభ్రం కూడా చేయలేరా అని కాంట్రాక్టరుపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మా పురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పగిడ్యాల మండలం, జూపాడుబంగ్లా మండలం గ్రామాలకు, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టిందన్నారు. ఈ రెండు మండలాల ప్రజలకు అంకితం చేస్తే మంచినీళ్లు సదుపాయం కల్పించకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ స్టోరేజ్ ట్యాంక్ శుభ్రంగా లేకుండా వాటర్ సరిగా ఫిల్టర్ చేయకుండా పంపిణీ చేస్తే ఎలా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ తో చర్చించి నీటిని సరిగ్గా శుద్ధి చేసి ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడగ జంగం సిరిగిరి సుజాత, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి






**- ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానం మంచి పరిణామం**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

మనగళం, నంద్యాల : వినూత్న బోధనా పద్ధతుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంతో అవసరమని, ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం మంచి పరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల ఆర్కే ఫంక్షన్ హాల్ లో అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, అపుస్మా చైర్మన్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను ప్రధానం చేస్తుందని, ప్రైవేట్ స్కూల్లో మంచి బోధన చేసే వారిని కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నిర్వహించి అవార్డులు అందించడం మంచి శుభపరిణామం అన్నారు. ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకాలని, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని కోరారు. ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలని, వాటిని కచ్చితంగా పరిష్కరిస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. అనంతరం అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు లోగోను ఆవిష్కరించారు. అలాగే బెస్ట్ టీచర్స్ అవార్డు పొందిన వారిని మేమేంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అపుస్మా స్టేట్ ప్రెసిడెంట్ తులసి విష్ణు ప్రసాద్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, అపుస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ శాంతినికేతన్ స్కూల్స్ అధినేత సుధాకర్, శ్రీరామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి

# భారత జాతీయ జట్టు అని పిలవొద్దని పిటిషన్..




మనగళం, భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలోని క్రికెట్ జట్టును భారత జాతీయ క్రికెట్ జట్టుగా పిలువడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది. విచార సందర్భంగా పిటిషనర్‌కు హైకోర్టు చీవాట్లు పెట్టింది. ఇలాంటి పిటిషన్లతో విలువైన కోర్టు సమయాన్ని వృథా చేయొద్దంటూ హెచ్చరించింది. అయితే, ప్రభుత్వ యాజమాన్యంలోని దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో వంటి సంస్థలు బీసీసీఐ ఆధ్వర్యంలోని భారత జట్టును 'టీమిండియా'గా పిలువడంపై న్యాయవాది రీపక్ కన్సల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషన్‌ను బుధవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావులతో కూడిన ధర్మాసనంపై పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఆడుతున్న జట్టును భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం లేదని మీరు చెబుతున్నారా? అని ప్రశ్నించింది. బీసీసీఐని పక్కన పెడితే.. దూరదర్శన్, మరో సంస్థ అయినా టీమిండియా అని పిలిస్తే, చూపిస్తే అది భారత జట్టు కాకుండా పోతుందా? అంటూ ప్రశ్నించింది. క్రీడల్లో ప్రభుత్వ జోక్యం ఉంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో తెలుసా? అంటూ ధర్మాసనం గుర్తుచేసింది. పిల్‌ను విచారించడం కోర్టు సమయాన్ని వృథా చేయడమేనని అభిప్రాయపడ్డ కోర్టు.. మంచి అంశాలపై పిల్ దాఖలు చేయాలని సూచించింది. బీసీసీఐ అనేది తమిళనాడు సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదైన ఒక ప్రైవేట్ సంస్థ అని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 12 ప్రకారం అది ప్రభుత్వం పరిధిలోకి రాదని న్యాయవాది రీపక్ కన్సల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ సైతం బీసీసీఐని జాతీయ క్రీడా సమాఖ్య గా గుర్తించలేదని.. ఈ విషయం ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రచార సంస్థలు టీమిండియా, భారత జాతీయ జట్టు అని పిలువడం, జాతీయ జెండాను ఉపయోగించడం చట్టవిరుద్ధమన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడంతో పాటు ప్రైవేట్ సంస్థకు అనవసరమైన ప్రయోజనం చేకూరుస్తుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. చిహ్నాలు, పేర్ల (అక్రమ వినియోగ నిరోధక) చట్టం-1950, ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా-2002ను ఉల్లంఘించడమే అవుతుందని వాదించారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310